REGD N No 45
M 3813

కమ్యూనిస్టులు
కాంగ్రెసు
గ్రంథకర్త:- వి.సి.జోసి
వెల. 0-4-0
దొరుకుస్థలము:-

గోలకొండ పత్రిక

102927

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను తా. క. ౧౮౬౬ తారణ నం. పుష్య శు. ౧౧ (౨౨-౧౨-౧౯౪౪) సోమవారము ● సంచిక : 4

ఆంధ్ర విద్యాభివర్ధనీ సంఘమువారి

విద్యా దానములు

ఓరుగల్లు

ఆంధ్ర విద్యాభివర్ధని సంఘమువారు ౨౦-౧౨-౪౪ తేదీన సమావేశమై యీ క్రింది ముఖ్యాంశములను తీర్మానించిరి. అందలి సారాంశము

౧. ౨౧౦౦౦ వేల రూపాయలతో శ్రీ ... సంపన్నులైన వారి ద్వారా ప్రదేశములో పాఠశాల భవనమును త్వరలో కట్ట నిర్ణయించుకున్నారు.

౨. ఆంధ్ర పాఠశాల కార్యదర్శిగారగు శ్రీ ... అనంతరావుగారితో జరిగిన యుత్తర ప్రత్యుత్తరములన్నియు చదువబడి రికార్డు చేయబడినవి. పీజీ ఫలితముగ ... ఆంధ్ర పాఠశాలను సైతం సంఘమువారి యాజమాన్యమున నడుపుటకు తీర్మానించనైనది.

౩. పాఠశాల భవన నిర్మాణమునకై ... వెంకట్రామం ప్రభర్పుగారు సంఘ సభ్యులగు శ్రీ చందా కాంతయ్యగారితో ౧౦౦౦౦ రూపాయల వాగ్దానము చేసినందులకై సంఘమువారు కృతజ్ఞతలు సమర్పించుచున్నారు. ఇదే సందర్భములో విరాళముల ప్రోగు చేయవలసిన పాఠశాల వర్గ సభ్యుల నిర్ణయించుచున్నారు.

౪. శ్రీ చందా కాంతయ్యగారు ఆంధ్రవిద్యాభివర్ధని సంఘమునకు చేసిన రు ౨౫-౨౦౦ ఖర్చు పెట్టుకొనిన గరిమెళ్ళ కోదండరామయ్యగారికిచ్చుటలో ... భాగము ఆంధ్రవిద్యాభివర్ధిని సంఘము పోషకార్థమై ఏర్పాటు చేసినారు.

అందుకుగాను విరాళ రూపకంగా వారు కృషి చేసి దీనిని నిర్వహించుబాధ్యత అధికారమువారికి సంపూర్ణముగా యున్నది. కాబట్టి దీనిభవిష్యత్తు ... ఉంచుకొనుటకు తీర్మానించినారు.

కాబట్టి విద్యాలయాభివృద్ధికి ... ధించిన విధ్యర్థమైన ఆస్తిని అమ్ముటకు గాని తాకట్టు పెట్టుటకు గాని పాలకవర్గసభ్యులకు ఏవిధమైన అధికారము లేదు.

ఈపాఠశాల అభివృద్ధి కరకుటకుగాను శ్రీచందా కాంతయ్యగారు విరాళము ద్వారా గాని లేక సొంతనిధినుంచి గాని లేక చందా కాంతయ్య గారి ట్రస్ట్ నుంచి గాని వారి బాధ్యతతోనే జరుపవలయును.

ఈ తారీఖు శ్రీ చందా కాంతయ్య గారి ద్వారా వసూలయిన మొత్తములు

రు ౧౦౦౦౧ గరిమెళ్ళ వెంకటపాపయ్యగారు.
౫౦౦౦ " " రామానుజయ్య-
౫౦౦౦ " " లక్ష్మీనారాయణ
౫౦౦౦ బెలిద ముకుందం గారు
౧౧౧౦ సూరా అగయ్య "
౧౧౧౦ ఆనాస బుచ్చయ్య "
౫౦౦౦ అమృతవనస్పతి కంపెని గణియాబాద
౧౧౧౦ మహంకాళి శివనారాయణ బ్రదర్సు ఘనపురము
౬౦౦ పాలాపురము లక్ష్మయ్యగారు
౩౫౦౦౦

పై మొత్తము వసూలు చేసిన శ్రీ చందా కాంతయ్యగారి కృషిని ప్రశంసించుచు, వారికిచ్చిన దాతలకు కృతజ్ఞత అర్పించనైనది.

భవన నిర్మాణమునకు కనీసము లక్షలకు రూపాయలు అవసరముగాన ఓరుగల్లు పౌరులు ఇతరత్ర దాతలకు యీదారిత ప్రకటించవలసిన కోరనైనది.

ఇట్లు
యం. యస్. రాజలింగం
కార్యదర్శి

కమ్యూనిస్టు పార్టీలు

శ్రీ గోలకొండ పత్రికా సంపాదకులకు-వ్రాయునది విజ్ఞాపన

ఆయ్యా తేది ౨౦ డిసెంబరు ౧౯౪౪ రోజున తేదు యాదగిరి గుట్టకు మధ్యాహ్న ప్రచారమునకై పోయినపుడు ఆలోచించుచున్నారు వ కొండాపురం తాలూకా గ్రామ క్రింది గ్రామాదుల నుంచి సుమారు రెండువందల మంది రైతులు వచ్చిరి. రైతులు నాలోచించి సభామంటపములోకే అడిగినారు వారికి సమాధానములు చెప్పుచుంటిని కడపటి ఆయుట్ల రాంచంద్రారెడ్డి కొంతసేపు మొదలైనవారు వ రాంవరం దగ్గర అచుట్ల ప్రక్కల గ్రామములకు పోయి రైతుల సహాయం తీసుకొని దేశముఖ వనకదార్లను బాధ్యులుగా టులపాలు జేసి రైతులకు ఖిలాఫు పార్టీ చేసి రాంవరకు డాక్టర్ రాంచెంద్రావు గారు నివసిస్తున్నారు సాకరాం చంద్రారెడ్డి యీ ఉభయులనుబలిపెట్టి తేనె ప్రచారం బాగా సాగుతుందని యాదగిరి గుట్టక్రింది యుండియు భావిదృష్టిగి సభచేయుచు రైతులకు బోధచేస్తున్నారు అట్టివిషయం నాతో అన్నారు గదా ఆయుట్ల రాంచెంద్రారెడ్డి గారు మాకు బాగా చెప్పినారు కాని మా గ్రామస్తులు అందరు వకటిగా వుండలేదు యీ క్రోధమైన పని మానుం చితాదని కొంతమంది రైతులు వెళ్లిపోయినారట యీ విషయం యాదగిరిగుట్ట పయిన కూడా గుట్ట కింద ప్రచారం అంతా తెల్పుచున్నది రేమిప్రచారమంటే దేశముఖులను బలిపెట్టే ప్రచారం అని అందరు అనుచున్నారు అందరు కమ్యూనిస్టు పార్టీవారలు తప్ప యితరులు ఏ పార్టీ వారు కానరాలేదు

ఇట్లు
జా. కా. రెడ్డి

హైద్రాబాదు ప్రభుత్వము వారు ఇప్పుడు ఇద్దరు మాల్కులకు సిగరేటి గనులకు పనిచేసే గనుల పనులను చేర్చుకొనుటకు మనుషులను విదేశాల పంపనున్నారు.

...   ...

భద్రాచలంలో కలరా వ్యాపించినందున అచ్చటి తిర్నాళ్ళ యాత్రికులు పోరాదనియు టికెట్లు ఇవ్వబడవనియు హైద్రాబాదు ప్రభుత్వము వారు ప్రకటించినారు.

...   ...

మరొక హత్యా.

హైదరాబాదులో కాచిగూడలో ఒక అరబ్బును ఆదివారం రాత్రిపూట చంపిరి మియాభాయి ఆనేవాన్ని యీ సందర్భములో పట్టుకొన్నారు.

గోలకొండపత్రిక

తారణ సం॥ పుష్య శు॥ ౧౧ సోమవారము

చిదంబర రహస్యము.

చిదంబరంగుడిలో కనకసభ అను అంతర్భవన మొకటి కలదు. అందు నటరాజస్వామి విగ్రహ మున్నది-ఆభవనములో మరొకగదికలదు దాన్ని రహస్యగది అని అంటారు. అందు ఏవిగ్రహమున్నూ లేదు. శివుడు ఆకాశ.(అనగా శూన్యం-ఆకాశం గగనం శూన్యం!] రూపములో అందుసంచరిస్తూ ఉంటాడట! అందుచేత శివుని లింగరూపముకూడా అందులేదు. తుదకు తేలినదేమంటే చిదంబరరహస్యమంటే ఉత్తది అన్నమాట!

ఇప్పుడు అమెరికాఖండములోకూడా ఒక చిదంబర రహస్యమున్నదని మొన్న నే ౨౦ డిశంబరునాడు బయటపడినది. సంయుక్తామెరికా సభాపతియగు రూజ్వెల్టుగారు ఒక పత్రికాసభలో ఇట్లుసెలవిచ్చినారు.

"అతలాంతిక విమోచనపత్రము [చార్టర్] మీద ఎవ్వరున్నూ సంతకముచేయలేదు. దాని ప్రతి ప్రభుత్వంవద్ద లేదు. అతలాంతిక చార్టర్ పేరుతో ఒకకాగితాన్ని గీకి [Scribbled] యుంటిమి. దానిపై చర్చిల్ హంసపాదులు పెట్టి సవరణచేసియుండిరి."

౧౯౪౧వ సంవత్సరం అగస్టునెలలో అతలాంతిక చార్టర్‌ను చర్చిల్‌గారు రూజువెల్టుగారు కలసి లోకానికంతా వినండి వినండి అని డాండుబాజాలతో రేడియోపై ధ్వనించి యుండిరి. ఓహో! ఇకేమున్నది చేతావని ప్రకారం కృతయుగం రానే వచ్చింది అని ప్రపంచమంతా ఆనంద సాగరములో మునిగి ఉక్కిరి బిక్కిరియై యుండెను. అతలాంతిక అష్టసూత్రాలే ఈ భూలోకగ్రహమున ఇక శాశ్వత విమోచనహేతువనిరి.

అమెరికాలోని పత్రికలంతా దినాల పేరట ఇదేముచ్చటను ప్రచారం చేసి చేసి విసిగిపోయెను. ఇంగ్లండు పార్లమెంటులో పెద్దపెద్ద ఉపన్యాసాలు ప్రశంసావాక్యాలు జరిగెను. ఛార్టరు జనకద్వయములో నొకరగు చర్చిల్ మహాప్రధాని శేఖరులుంగారు ఇంకా అతలాంతిక మహాసాగరంలోనే ఉండినారు వారిసానములో మేజర్ అట్లీగారు ప్రధానమంత్రులుగా దాన్ని సామ్రాజ్యానికంతా ప్రకటించిరి. ఎవ్వరో ఉత్సాహవంతులు లేచి ఏమయ్యా ఈ విమోచక పత్రము. హిందూస్థానానికి కూడా వర్తిస్తుందా అని అట్లీగారి నడిగితే "ఓ! వర్తించకేమి? బాగా వర్తిస్తుంది" అని అన్నారు. ఆ వాగ్దానంచేత బ్రిటిషు సామ్రాజ్యం దివాలా (Liquidate)తీస్తుందేమో అని చర్చిల్‌గారు భయపడి వారం పది దినాలకు తాము తమ గద్దెను ఎక్కి "ఈ అతలాంతిక విమోచన పత్రంకి హిందూస్తానానికి వర్తించనే వర్తించదు" అని గట్టిగా ప్రకటించిరి.

అనాటినుండి దానిపై చర్చలు జరుగుతునే ఉండెను. అది ప్రకటితమైనకాలమున ౧౯౪౧ లోని ఆగస్టు మాసమున మన మిత్రమండలికి దీర్ఘరాత్రిగా ఉండెను. ఇప్పుడు మబ్బులు విచ్చుకొని పోయినవి. మన కైవారికి ఉషఃకాలము కనబడింది. అంతలోనే చీకటిరాటిలోపుట్టిన పత్రము చీకట్లోనే మాయమైంది. మాయమైతే అయింది కాని చిత్రమేమంటే ఈ మూడేండ్లనుండి ఈ పత్రమునుగూర్చి లేనేలేదు అని ఎన్నడున్నూ అనలేదు. ఇప్పుడు ఈవిధంగా ఇది పరిణమించినది ఇది యుద్ధానంతరం నిర్మాణోల కన్నింటికిని గొప్పదెబ్బ. అష్టసూత్రాలతో ప్రపంచానికి మోక్షమిచ్చేమాట యెగిరిపోయింది మళ్ళీ మనం యుద్ధాదిస్థితిలోనికి వచ్చినాము. ఈయుద్ధానికి ఏది ఆదర్శంఅనే ప్రశ్న అట్లే నిలిచియున్నది. అమెరికా ఇంగ్లండులోని మహా మేధావులంతా ఇదే ప్రశ్నను నేటివరకు అడుగుతూవచ్చినారు- చార్టర్ ఒక సమాధానంగాఉండెను. అకాస్తకూడా ఎగిరిపోయింది- పంచ పాండవులంటే నేనెరుగనా అని నిరూపించినవానికథ వలె పరిణమించినది.

తిండికొరత పరీక్షకురాండ్రు వస్తారు జాగ్రత్త !!

హైద్రాబాదు ప్రభుత్వమువారు స్త్రీలను పరిశోధకురాండ్రుగా నియమించినారు వారికి యూనిఫారం, వేషం వేస్తారు వారు యిండ్లలోనికి ప్రవేశించి మూటలు గింజలు అంతా శోధిస్తారు దొంగతనంగా మూటలు మూటలు ధాన్యంకూర్చి పెట్టుకొన్నవారికి అవస్థనే కలుగుతుంది

ఆస్త్రీ అధికారులు యిండ్లలోకి ప్రవేశించి పరిశీలించి అప్పుడు ఇంటివారు ఏమిన్నీ ఆటంకపరుపరాదు అని ప్రభుత్వంవారు శాసించినారు.

రెడ్డిహాస్టల్ రజతోత్సవం

[illegible] ౧౨-౨-౩ ఫర్వర్ది తేదీలలో జరుగును.

చందాలను గ్రహించిన దాతలు రసీదులు తీసుకొని చందాలపై ప్రయత్నము చేయుచున్న మిత్రులను తొందరగా పైకమును మిగిలిన రసీదులను పంపగలరు ఇతరవివరాలు కార్యక్రమం ఇంకతో తెలుపుదుము

కార్యదర్శి

ఖాక్సారు పార్టీలో చేరిన అబ్దుల్ జబ్బార్ ఖాన్ అనే ఆతని హైదరాబాదు పోలీసువారు పట్టుకొని పోయినారు అందు ఖాక్సార్లు ఆందోళన చేయుచున్నారు ఎందుకు పోలీసువారు పట్టుకొన్నారో కారణం తెలియదు

... ...

నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు

ద్వితీయ మహాసభ—ఓరుగల్లు

ఆంధ్రమహాజనులెల్లరు ఈసభకి ఆహ్వానము గా భావించి రావలెను ౨౩ డిసెంబరు తా॥౩-౩౦ బండిలో గాని, ౧౨-౫౦ డీజల్ కారులో గాని సా॥౩-౩౦ బండిలో గానివచ్చి వరంగలు స్టేషనులో దిగి సేవకు కార్డులు పొంది దయ చేయప్రార్థన

కార్యదర్శి

ఆర్యసమాజ వార్షికోత్సవం

౩౧డిసెంబరు౨౨ నుండి హైదరాబాదు నగరంలో జరుగును ౨౫౦౦మందికి పెండాలు వేయబడినది జగత్ప్రఖ్యాత మహావ్యక్తులు ఉత్తరహిందూస్థానమునుండి వస్తున్నారు పండితసత్యదేవ, సూర్యదేవు లొర్జదద్రి మున్నగుమహాపండితులు ౧౦కుండీల రకవస్తున్నారు స్త్రీలకు ప్రత్యేకస్థలం ఏర్పాటయినది

దేశమునిండా గజ్జి చర్మరోగాలు వ్యాపించు కొన్నవి. అవి అంటు జాడ్యాలు చర్మరోగాలుం డువారి బట్టలను ఇతరులు కట్టుకుంటే లేక వారి ప్రక్కనకూర్చుంటే ఆజాడ్యం ఇతరులకు వ్యాపిస్తున్నది. ఈ జాడ్యానికి బాగా చికిత్స చేసే దానికి మంచి మందులు అస్పత్రులకంతా హైద్రాబాదు ప్రభుత్వమువారు సప్లయి చేసినారు.

హైద్రాబాదు ప్రభుత్వమువారు ఇకముందు పెన్షను పొందే సర్కారీ ఉద్యోగులెవ్వరున్నూ ఏ రాజకీయములోనూ పాల్గొనరాదు. అని శాసించినారు పలుమారు పెన్షనుదారులు రాజకీయాలలోను ప్రభుత్వమునకు నష్టకారియగు విషయాలలోను పాల్గొంటున్నారు. దానివల్ల శాంతికి అంగమును కలిగించుటకు సాయపడువారౌతారు కట్టివారిని కోర్టులో విచారించితే కొన్నిమారులు వారినుండి మచ్చలికలు తీసుకొని వదలవచ్చును. లేదా సరిగా రుజువులేదని వదల వచ్చును కావున ప్రభుత్వము వరు పెన్షనుదారులను గూర్చి విచారణచేసి వారట్లు రాజకీయములో పాల్గొనినట్లు రుజువైన వారి పెన్షనుపూర్తిగాలేక కొంతభాగం ఆపివేయబడును. "చెడ్డ నడవడిక" కలిగిన అధికారులకు ఇచ్చు పెన్షనుకూడా సివిల్ ఉద్యోగ శాసనము ప్రకారము విచారించి ఇయ్యబడును అని ప్రభుత్వమువారు శాసించినారని దక్కన్ న్యూస్ ప్రకటించినది

.. ...

న. ఖుస్రూజంగుగారు మంత్రిగా మెచ్చుకోదగిన సేవచేసినందుచే హైద్రాబాదు ప్రభుత్వంవారు వారికి ౧౦౦౦ రూ॥ పెన్షను ఏర్పాటు చేసినారు-

యుద్ధ పరిస్థితి

మిత్రమండలిజర్మనీకి దక్షిణదిక్కు. జర్మనీదేశములోనికి ౧౫ మైళ్లు చొచ్చుకొనిపోయినది- జర్మనీవారు బెల్జియంలో మాత్రము మిత్రమండలి సైన్యాన్ని బాగా ఒత్తిడిచేసి అనేకముయిళ్లు వెనుకకు పారద్రోలినారు ఆప్రాంతములో మిత్రబలం తక్కువైనదికాని భయోత్పాతం ఏమిన్నీ లేదని ప్రకటించుచున్నారు

గ్రీసులో ఇంగ్లీషు సైన్యం హిందూస్థానీసైన్యం ప్రజాపార్టీవారితో యుద్ధాలుచేస్తున్నవి ఏథెన్సు నగరంలో పోరాటమింకా తీవ్రముగానే ఉన్నది- ఈగ్రీసులో గ్రీకుప్రభుత్వ పార్టీపక్షంవహించి ప్రజాపార్టీవారిమీద ఇంగ్లీషువారు యుద్ధంసాగించడం ఇంగ్లాండులోని పార్లమెంటులో కార్మికకర్షకులకు ఏమిన్నీ యిష్టంలేదు తుదకు కొందరు చర్చిల్‌గారి పార్టీవారే విముఖులైనారు, పైగా పార్లమెంటుసభ్యులు చర్చిల్‌గారికి తోడుండునని కటువుగా ఉన్నారు. ఇటువుండగా అమెరికాలో పాలపత్రికలు ఒకగోల పెట్టుచున్నవి- అమెరికావారు ఇంగ్లండుకు గ్రీసుమాలాన మనస్పర్ధలు రెక్కవైనవి. అంతేకాదు పోలెండులో స్టాలిన్ భల్లూకంపట్టుతో దూర్చుపోలెండునంతా సాదేలని మింగి గ్‌నుమన్ దూర్చుంటే పోనీలే పోతేపోయింది అని చర్చిల్‌గారన్నందుకు అమెరికాలో క్రోధంపెరిగింది అతలాంతిక చార్టర్ సముద్రం అడుగులో ఉదురుగా కూర్చున్నదని వారు విమర్శించినారు.

జర్మనులు బెల్జియం ల్యక్సెంబర్గలో చాలా విజృంభించినారు రన్ స్టెట్ అను జర్మను సేనాని గొప్పసైన్యముతో బెల్జియంలోని అమెరికా సైన్యాలను చిందరవందరచేసి ౩౫ మైళ్ళకుపైగా వారిని వెనుకకు నెట్టి పెక్కండ్ర అమెరికనులను ఖైదీలుగా తీసుకొని విజృంభించుచూ ముందుకు సాగినారు మిత్రమండలివారు ఆప్రాంతానికి చాలా వేగముగా సహాయాన్ని పంపుతూఉన్నారు జర్మనులుకూడా సహాయం చాలాతెప్పుతుంటున్నారు "చాలాగొప్పయుద్ధం" అక్కడ జరుగుతూఉందని చర్చిల్ పార్లమెంటులో చెప్పినారు అమెరికా సైన్యాలు పీనుగు పెంటలుగా సైగ్‌ఫ్రీట్‌అను బెల్జియం ఆదరిలో పడినవి వారియొక్కతొలి ధ్వంసమైనవి. ఇది వారికిగొప్పదెబ్బ అనియు చాలాదుఃఖకరమైన దనియు వారొప్పుకొనుచున్నారు.

న. ఐహియార్జంగు బహద్దరు అనే హోయిగాబు సాహెబుగారు ఉస్మానియా గ్రాజుయేయుయునివర్సిటీ... హైద్రాబాదు బాదేహామహలు మంత్రిమండలిలో ఒక మంత్రిగా యుండవచ్చునని అంటున్నారు.

... ...



గోశాలకొరకు ౪ ఎకరముల భూదానము

జగిత్యాల ౧౦-౩-౫౪.

జగిత్యాల ప్రముఖులు శ్రీయుత రాంరావు వకీలుగారి అధ్యక్షతయందు శ్రీజీవరత్నజ్ఞానప్రచారక మండలి హైద్రాబాదు వారిని పిలిపించిరి. వీరి ప్రచారమువల్ల జగిత్యాలలో ఒకనూతన శోభ కలిగినది. ప్రజలలో నూతన భావములు ఉద్భవించినవి.

స్థానిక వైశ్యప్రముఖులగు శ్రీయుత బచ్చాలి పుల్లయ్యగారు జగ్గాజీవారి ధర్మశాల ప్రక్కలో యున్నస్థలము మరియు నాలుగు ఎకరములవర గోశాల నిమిత్తమై దానమిచ్చిరి. శ్రీయుత రామంచ లక్ష్మీకాంతముగారు ౧౦౦౧ రూపాయిలు గోశాల నిమిత్తమై యిచ్చుటకు వాగ్దానము చేసిరి. గోశాలపనులు నిర్వహించుటకు శ్రీయుత రాంరావు వకీలుగారు ఒప్పుకొనిరి — —

చందా వివరాలు
సం॥రము చందా ౮ హాలీరూపాయిలు
ఆరు నెలలకు ౪ రు ,, ,,
విదేశీ ఇండియాకుచందా ౭ కల్దారు రూ.
విడి ప్రతి ౦-౧-౪
[పాత పత్రిక వెల ప్రత్యేకము
Vol. 19 — No 64

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad·Dn·

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT
25—12—1944

శ్రీనిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

వార్షికోత్సవము

ఆహ్వాన సంఘప్రకటన — ఓరుగల్లు

నిజాంరాష్ట్రాంధ్రసారస్వత పరిషత్తు వార్షికోత్సవము ఓరుగల్లు నందు శ్రీ ఉదయరాజ రాజేశ్వర్‌రావు (ఆహ్వాన సంఘాధ్యక్షులు) గారి భవనావరణములో ఫుస్యశుద్ధ ౧౪, ౧౫ ౺ు॥ సరియగు డిసంబరు ౨౮, ౨౯, 30 (బహమన్ ౨౫, ౨౬, ౨౭)గురు శుక్ర శనివారములలో జరుగును ఆహ్వాన సంఘకృతమగు ఏర్పాట్లు చాలవరకు పూర్తి అయినవి. ఉత్సవములజయప్రధమగ జరుపుటకుగాను రాష్ట్రములోని సారస్వతాభిమానులు రచయితలు రసికులు వచ్చెదరని ఆశించుచున్నాము

ఆహ్వాన సంఘాధ్యక్షులవారి భవనావరణమునందు సభలకై ప్రత్యేక మండపము సిద్ధమగుచున్నది: అన్య ప్రదేశములనుండి విచ్చేయు సభ్యులకొరకై ప్రత్యేక వసతులు చేయబడుచున్నవి వైష్ణవ పండితులకు స్థానిక రామానుజ కూటమునందు ఏర్పాటుచేయనైనది

౨౯వ డిసంబరునాటి కవి సమ్మేళనము ఓరుగల్లు కోటయందు జరుగును దానికై అచ్చట ప్రత్యేక ఏర్పాట్లు జరుచున్నవి ఆంధ్ర కవిసమూహము ఈ అమూల్యమైన అవకాశమును ఎట్లువిని యోగించుకొనెదరో చూడవలయును,

ఆహ్వానసంఘమునకు ఇంతవరకు వివరింపబడిన మొత్తము రెండువేల నాలుగువందల యేబది (అయిదు [illegible]) రూపాయలు [illegible] స్వయంసేవకులను [illegible] సహాయము చేయవలయునని ప్రత్యేకముగా మనవి చేయుచున్నాము

వివిధ ప్రాంతములనుండి విచ్చేయు వారికొక మనవి.

ఓరుగల్లు పట్టణమునకు రావలెనన్నచో వరంగల్లు స్టేషనులో దిగిన వెంటనే టిక్కెట్లను చూపి తమతమ రేవునింగు కార్డులు తీసికొనవలెను. ఆహ్వాన సంఘమువారి స్వయం సేవకులు స్టేషను వద్ద విచ్చేయు వారలకు [illegible] కారటులు ఇప్పించెదరు హోటలులందు భుజించువారలు కార్డు తీసుకొనబనిలేదు కాని హోటల్లలో చాలామందికి భోజన సౌకర్యము లు లభించవు కాన ఆహ్వాన సంఘమే వీలైనంత వరకు భోజన సౌకర్యము చేయుటకు ప్రయత్నించు చున్నది [illegible] కార్డు తెచ్చుకొనిన వారలు ఆ విషయమును గమనించి స్టేషను నందు రేషను కారటు తీసికొనవలెను లేకున్న ఇబ్బందులు కలుగవచ్చును. కొంతవరకు బాధకరమైనను పరిస్థితులను గమనించి వార్షికోత్సవమునకు విచ్చేయు భాషాభిమానులు ఆహ్వాన సంఘమువారికి తోడ్పడెదరని ఆశించుచున్నాము

ఆంధ్ర మహాసభకు సంబంధించిన వారందరి కొరకు వరంగల్లు స్టేషనుకు సమీపముననున్న పట్టణ ఆంధ్రకమిటీ ఆఫీసునందు వసతి ఏర్పాటు చేయనైనది వివిధ ప్రాంతముల యందలి పరిషత్తు శాఖల కార్యదర్శులు తమ తమ ప్రాంతములో రచయితలను భాషాభిమానులను పరిషత్తుపక్షమున ఆహ్వానించి వారలను వార్షికోత్సవమునకు వచ్చునటుల చేయవలయును- రాష్ట్రమందలి సారస్వతాభిమానులు, ఆహ్వానసంఘమువారి ప్రత్యేక ఆహ్వానము రాలేదని సంకోచపడక వ్యక్తిగతాభిమానము చేయబడు ఈ ప్రకటనే ఆహ్వానముగ నెంచి వార్షికోత్సవమున పాల్గొన ప్రార్థించుచున్నాము, నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వతమునకు సంబంధించిన ఉత్సవము జరుగుచుండ ప్రత్యేక ఆహ్వానలాంఛనము ఆంధ్రేతరులకుగాని ఆంధ్రులకుగాదని సవినయముగా మనవిచేయుచున్నాము రాష్ట్రములోని ప్రతివారికి ఆహ్వానముపంపుట సాధ్యముకాదు అందరికీర్దు చిరునామాలు తెలియవుకాన ఆ హ్వానసంఘ ప్రకటనయే ఆహ్వానముగా భావింపవలయునని ప్రార్థించుచు మీకందరి సహకారమును ఉత్సవము జయప్రద మొనర్పింప అవసరమని మనవిచేయుచున్నాము

కావ్యాజి నారాయణరావు
ఆ॥ కార్యదర్శి

(శ్రీ) ప్రభువుగారికి కానుకలు

హైదరాబాదు పరిశ్రమల ప్రదర్శనం చాగె ఆయాలో [illegible] విజయం చేసిరి ఆనంద [illegible] దుకాణాలవారు కొందరు తమతమ యుత్తమ వస్తువులను శ్రీ వారికి కానుకబట్టి సమర్పించుకొన్నారు వెండి బంగారు పొదిగించిన వస్త్రములను కడిరాలు సమర్పించుకొనిరి

గ్రామసేవాదళ పరీక్ష

ఆంధ్రజాతీయకమ వరంగల్ జిల్లావారు ఈ సంవత్సరము ౧౩౫౪ (ఫ. శ. కాలమున) గ్రామసేవాదళ పరీక్షలు జరుపుటకు నిశ్చయించిరి పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి డిప్లొమాలు కొసంగుటకుకూడ నిర్ణయము జరిగినది. మార్చినెలలో ప్రాథమిక పరీక్షలు జరుపబడును కావున ప్రాథమిక పరీక్షలలో ఆంధ్రసోదరులు పాల్గొని జాతీయతను గ్రామసేవాదళ పరీక్షా కార్యక్రమాన్ని విజయవంతమొనర్పగలరని కోరుచు పరీక్షార్థులకు జాతీయసేవకులకు వివరములు తెల్పుచున్నాము

ప్రాథమిక పరీక్ష పాఠ్యగ్రంథములు

౧ మనఇండియా: మసాని గారిఅనువాదము చింతా దీక్షితులు
౨ నిజాంరాష్ట్ర పరిపాలన: సురవరము ప్రతాపరెడ్డిగారు
౩ నేటి భారత రాజ్యాంగము; దిగవల్లి వెంకటశివరావు గారు
౪ గ్రామము: గ్రామార్థిక పరీక్షామండలి శాస్త్రులవారి పాఠ్యగ్రంథము
౫ నిర్మాణము; యం. యస్ రాజలింగము గారు
౬. రాజ్యాంగ వివేకము

పరీక్షాతేదులు పత్రికాముఖమున ప్రకటించగలము

అనుగుణ పరీక్షాధ్యక్షులు యున్నచోటు పరీక్షాకేంద్రముగా ఏర్పాటుచేయబడును

అవసరములకై ఆంధ్రజాతీయసమితి వరంగల్ జిల్లా కార్యాలయము, రామన్నపేట, వరంగల్ C/o సుభాను పరిశ్రమశాల వారలకు వ్రాయండి

పెండ్యాల రామానుజరావు
ఆం, జా, జ, కార్యదర్శి

[illegible] Published [illegible] Press, Hyderabad-Dn. Editor S. Pratap Reddy, B.A. [illegible]